# బతుకమ్మ

17 ఫిబ్రవరి 2024

## లోపలి కమ్మల్లో..

### కవర్ స్టోరీ




**ద లీడర్**

సప్తతిలోనూ రాష్ట్ర నిర్మాణం కోసం స్థపతిలా శ్రమిస్తున్న కేసీఆర్ వ్యక్తిత్వం మహోన్నతం. వక్తృత్వం సమ్మోహనం. ఆలోచన సమగ్రం. ఆచరణ విలక్షణం. నిర్ణయం సంచలనం. సామర్థ్యం అచంచలం. ఇలా ఎన్నో పార్శ్వాలను తనలో ఇముడ్చుకున్న విశిష్ట నాయకుడి జీవన చిత్రం అందరికీ ఆదర్శం..

6







5 మెచ్చినవీ... నచ్చినవీ...





12 బహుముఖ ప్రజ్ఞ!

23 కరెంట్ మీటర్

24 జాయ సేనాపతి..

భాషణం.. ఒక భూషణం! 31


### ఆత్మీయ వాక్యం

## నిండైన వ్యక్తిత్వం




సిద్దిపేట మట్టిలో ఉన్న పోరాట తత్వాన్నీ..
గాలిలో ఉన్న సంస్కార గంధాన్నీ..
నీటిలో ఉన్న చలనశీలతనీ..
పుణికిపుచ్చుకున్న అద్భుతమైన వ్యక్తిత్వం కేసీఆర్.

ఒక చిన్న ఝరి గిరులు దూకి జీవనదిగా మారినట్లు ఆయన అపారంగా, అనంతంగా విస్తరించారు. ప్రవహించినంత మేర చరిత్రను సారవంతం చేశారు. భూమిపుత్రుల పోరాటానికి వేగుచుక్కగా నిలిచిన ఆయన.. తెలంగాణ ఉద్యమానికి అపూర్వమైన నాయకత్వాన్ని అందించారు.

వాస్తవిక దృక్పథంతో, కాలానుగుణమైన వ్యూహ చతురతతో, ప్రజల సంసిద్ధతా స్థాయికి తగిన పోరాట రూపాలను సృజిస్తూ, ఉద్యమాన్ని స్థిరంగా, బలంగా నడిపించిన తీరు ఒక స్ఫూర్తిమంతమైన రాజకీయ పాఠం.

ఆరు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న తెలంగాణ మౌలిక సమస్యలను అనతికాలంలో పరిష్కరించిన పాలకునిగా ఆయన ఘనత అనన్యసామాన్యమైనది.

కేసీఆర్ బై చాన్స్ రాజకీయాలలోకి రాలేదు. బై చాయిస్ ఆయన రాజకీయాలను ఎంచుకున్నారు. ప్రజానేతగా కేసీఆర్ తొలి అడుగు నుంచీ, మూసలో ఒదగని విశిష్ట వ్యక్తిత్వంతో ఎట్లా ప్రయోగశీలిగా నిలిచారో, ఆయన ప్రయోగాలు తర్వాతి కాలంలో ఎట్లా విస్తృతిని అందుకున్నాయో మనకు తెలుసు.

ఆదర్శానికీ, వాస్తవానికీ నడుమ అనుసంధానం తెలిసిన కేసీఆర్ పరిణత దృక్పథం రేపటితరానికి ఆదర్శం.

(కొమురవెల్లి అంజయ్య 'సిద్దిపేట నుంచి సీఎం దాకా' పుస్తకానికి ముందుమాట)


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

**పోస్టు ద్వారా**

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

**ఈ-మెయిల్ :** sunmag@ntnews.com